**కామెడీ కథ**

# అప్పచ్చి వేళ ఇది!

''ఎక్స్‌క్యూజ్‌మీ సార్. కొద్దిగా పక్కకు జరుగుతారా?'' అడిగాడు బుజ్జులు.

''ఎలా జరగమంటావయ్యా. బస్ చూడూ ఎలా కిక్కిరిసిపోయి ఉందో. ఏదో ఇసుకేస్తే రాలదంటారే అలా ఉంది. అయినా ముందుకు పోయి ఏంచేస్తావు. ఇక్కడే నించో'' అన్నాడా పెద్ద మనిషి.

నిజంగానే బస్ కిక్కిరిసి ఉంది. అయినా ఈ టైంలోనే కదా తన వృత్తి లాభసాటిగా ఉంటుంది. అందుకే ఈరోజు ఒకటో తారీఖు కూడాను. ఛాన్స్ అస్సలు వదలకూడదు.

అందుకనే ''ప్లీజ్ సార్. జరగొద్దు గానీ కొద్దిగా నడుం అలా పక్కకు వంచండి. నా పనైపోతుంది'' అని మళ్లీ బతిమిలాడాడు బుజ్జులు.

అయోమయంగా చూశాడాయన ''నడుం పక్కకు వంచితే నీ పనైపోతుందా? అసలేమిటయ్యా నీ పనీ...''

రహస్యం చెబుతున్నట్టు అటూ ఇటూ చూసి ఆయన చెవి దగ్గరగా వంగి చెప్పాడు బుజ్జులు.

''అదిగో మీ ముందు నించున్న నీలం గళ్ల షర్ట్ టక్ కుర్రాడి పాకెట్లో పర్స్ చూశారా. ఎంత లావుగా ఉందో. ఖచ్చితంగా పదివేలు దొరకొచ్చు. అందుకే మీరు కొద్దిగా జరిగారంటే అది కొట్టేస్తాను.''

''ఏంటీ?'' కళ్ళు మిటకరించాడాయన. ఓ క్షణం తర్వాత కొంప కొల్లేరైపోయినట్టుగా అరిచాడు ''దొంగ...దొంగ'' అంటూ.

బస్ గభాల్న ఆగిపోయింది. ''ఏడీ? ఏడీ?'' అంటూ బస్సంతా కలకలం మొదలైంది.

'అయ్య బాబోయ్. ప్లీజ్ పెద్ద మనిషి గదా అని చిన్న సాయం అడిగినందుకు లావుగా కొంప తీశాడే!' అనుకుంటూ అందర్నీ తోసుకుంటూ పోయి బస్‌లోంచి దూకేసి పరుగుతీశాడు బుజ్జులు. అలా పరుగు తీస్తున్నాడు. అతనేనేమో దొంగ అని అనుమానించి అడ్డుకోబోయిన నలుగురైదుగురు 'ఏ కత్తేమయినా ఉందేమో? ఎందుకైనా మంచిది' అని ముందుచూపుతో ఆలోచించి అతను వెళ్లడానికి దారి చేసి, బుజ్జులు దూరంగా వెళ్లేవరకూ ఆగి అతను ఇక ఎలాగూ దొరకడని రూఢి చేసుకున్నాక అప్పుడు తాపీగా అరవడం మొదలెట్టారు ''దొంగ...దొంగ'' అని.

అలా ఓ అయిదు నిముషాలు పరుగెత్తి ఇక ప్రమాదం లేదనుకున్నాక ఆగి అలుపుతీర్చుకుంటూ ఆలోచించసాగాడు బుజ్జులు.

చదువులు చదివినా ఏం ఉద్యోగాలు వస్తాయిలే అని స్వయం ఉపాధి పథకం కింద బతుకుదామని ప్రొఫెషనల్ కోర్సులో చేరాడు తను. తాత ముత్తాతల నుంచీ తమ వృత్తి దొంగతనాలే కావడంతో దాన్నే కంటిన్యూ చేద్దామనుకుని గజదొంగ గంగులు ఆధ్వర్యంలోని బందిపోట్ బడాచోర్ కళాశాలలో జేబుదొంగతనాలు, ఇళ్ళ దొంగతనాలు కాంబినేషన్‌లో బి.తెఫ్ట్ అంటే బాచిలర్ ఆఫ్ తెఫ్ట్ డిగ్రీ పుచ్చుకున్నాడు.

పార్టనర్‌షిప్ ఉంటే మళ్లీ పంపకాల దగ్గర తగువులాటలు తప్పవని భావించి ఒక్కడే ప్రాక్టీస్ చేయదల్చుకుని శుభమా అని ఈవేళ రూటుమీద ఎక్కితే అది ఇలా తగలడింది.

ఒకసారి ఆదిలోనే హంసపాదు అయిందన్నట్టు అయ్యాక ఇక జేబు దొంగతనాలు చెయ్యబుద్ధి కాలేదు బుజ్జులుకి. ఇక ఇళ్ళ దొంగతనాలే మొదలెడదామనుకున్నాడు.

అందుకే లైట్‌గా భోంచేసి లేటెస్ట్ టెక్నిక్స్‌తో వృత్తి నైపుణ్యం పెంచుకునేందుకు 'ఆరేసిన వస్త్రం-దోచేసిన ఘనుడు' సినిమా సెకండ్‌షో చూసి మ్యాటీ ఎక్కాడు దార్లో కన్పించిన ఇళ్ళన్నీ పరిశీలనాదృష్టితో చూస్తూ.

ఒక చిన్న సైజు బంగ్లా ఆకర్షించింది. ఇంటి ముందు మున్సిపాల్టీ లైట్ వెలగడంలేదు. ఇంటి వెనుక మరో ఇల్లు లేదు. పొదలు, తుప్పలు... అవి దాటుకుపోతే రైల్వేస్టేషన్. సమయానికి గుర్తొచ్చింది బుజ్జులుకి. మరో గంటలో ఎక్స్‌ప్రెస్ ట్రైనుంది. సంపాదించిన సొమ్ముతో ఆ ట్రైన్ అందుకోగలిగితే మరో గంటలో పక్క ఊర్లో ఉంటాడతను. పోలీసు కుక్కలకు కూడా ఆనవాలు దొరకదు.

హుషారుగా ఈలేసుకుంటూ ఇంటి చుట్టూ ఓసారి తిరిగాడు. ఎక్కడ కన్నం వేస్తే బావుంటుందా అని ఆలోచించాడు. కన్నాల ఎక్స్‌పర్ట్ తను. ప్రాక్టికల్స్‌లో తను కన్నాలు వేస్తుంటే ప్రిన్సిపాల్ కం కరస్పాండెంట్ గంగులు కూడా ఓర్చుకోలేక పోయి చూస్తుండేవాడు మరి.

ఈ ఇంటికి కన్నం వేయాల్సిన అవసరం కనబడలేదు. ఎగ్జాస్ట్ ఫాన్ ఊడదీసి లోపలకు ప్రవేశించాడు. పిల్లిలా నడుస్తూ ముందుగా పారిపోవడానికి వీలుగా తలుపు గడియలన్నీ తీసి ఉంచాడు.

ఆ తర్వాత పెన్‌టార్చి వెలుగులో విలువైనవీ తేలికైనవీ అయిన సామాన్ల వేట సాగించాడు. ఎందుకంటే బుజ్జులుకి గాడిదలా పెద్ద పెద్ద బరువులు మోయడం ఇష్టముండదు. బంగారు నగలు, నోట్ల కట్టలు వెదికిన కొద్దీ దొరుకుతున్నాయి. దొంగాడికి తృప్తి ఉండకూడదు. అది తన ప్రిన్సిపుల్. అందుకని ఇంకా వెదుకుతూ‌ంటే ఒక క్యాసెట్ దృష్టి నాకర్షించింది. అది ఉడతా ఊతప్పం లేటెస్ట్ పాప్ మ్యూజిక్ ఆల్బం. కాసెట్ ప్లేయరూ కన్పించింది. అలసట తెలియకుండా పాప్ మ్యూజిక్ వింటూ పైలా పచ్చీసుగా దొంగతనం చేసుకోవాలన్పించింది. వెంటనే క్యాసెట్‌ను ప్లేయర్లో ఉంచి స్విచ్ నొక్కాడు.

మరుక్షణం...

బ్రహ్మాండమైన శబ్దంతో ''ఒయే...ఒయే...ఖాళీ...ఖాళీ...'' అంటూ మ్యూజిక్ స్టార్టయింది. అనుగుణంగా స్టెప్స్ వేస్తూ మరో నాలుగు వస్తువులు సంగ్రహించాడో లేదో ఇంట్లో ఉన్న లైట్లన్నీ వెలిగాయి. జనాలందరూ బుజ్జులు చుట్టూ మూగారు.

పాపం మంచి నిద్రలోంచి లేచారేమో వాళ్లకు బుజ్జులు ఎవరూ, అతను ఏం చేస్తున్నాడన్నది వెంటనే అర్థం కాలేదు. అందుకే ఆ మందలో ఒకావిడ-

''ఎవరబ్బాయ్ నువ్వూ? ఏం చేస్తున్నావ్ ఇక్కడా?'' అంటూ సాగదీసుకుంటూ అడిగింది.

బుజ్జులు అప్పటికే ఇంక దొరికింది చాలన్న మూడ్‌లోకి వచ్చేశాడు. అయితే ఆ నగలూ, నోట్ల కట్టలూ మూటకట్టడానికి కనీసం కర్చీఫ్ గుడ్డ కూడా తన దగ్గరలేదు. కొత్త బిచ్చగాడిలా హుషారెక్కి - 'సిరికింజెప్పడు...' అన్నట్టుగా వచ్చాడాయె మరి.

అందుకే ''నేను దొంగని'' అని పరిచయం చేసుకున్నాక రిక్వెస్ట్ చేస్తున్నట్టుగా ''చిన్న తుండు గుడ్డ ఇస్తావా ఆంటీ ఈ నగలూ, నోట్ల కట్టలూ




అవీ
ఇలాగే పట్టుకెళ్లాలంటే ఇ ంది కదా'' అని వీలై
నంత దయనీయంగా అడి చూశాడు.

ఆవిడ అవాక్కైపోయి ంది. మిగిలినవాళ్ళు మాత్రం బుజ్జులు మీదకి బడ్డారు.

ఇలాంటి పరిస్థితుల్లో ఎలా తప్పించుకోవాలీ అన్న విషయాన్ని డిగ్రీలో స్పెషల్ సబ్జెక్టుగా తీసుకున్న బుజ్జులు మరుక్షణ లో ఆ ఇంటి వెనుక ఉన్న రైల్వే స్టేషన్లో అప్పుడే వేగం పుంజుకుంటున్న ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌లో స్లీపర్‌కో లో ఉన్నాడు.

రెండో ప్రయత్నం కు వా విఫలం కావడంతో చింతాక్రాంతుడయ్యాడు జ్జులు. తనేంటి ప్రతిష్ఠాత్మకమైన బందిపోట్ బ చోర్ కాలేజీలో డిస్టింక్షన్‌లో డిగ్రీ పాసై కూడా క్క చిన్న దొంగతనం చెయ్యలేకపోతున్నాడు. త కు డిగ్రీ ఇచ్చిన 'చోర కళా పరిషత్' విశ్వవిద్యా యానికి ఎంత అవమానం ఇది!

టైం గడిచిపోతోంది. అప్రయత్నంగా ఓ సూట్‌కేస్ బుజ్జులు కళ్లలో పడింది. బాగా ఖరీదైన సూట్‌కేస్ అది. చైన్ కూడా వేసి లేదు. టైం చూసుకున్నాడు. మరో అయిదు నిమి షాల్లో తర్వాతి స్టేషన్ వస్తుంది. అందరూ గాఢని ద్రలో ఉన్నారు. ఈ సూట్‌కేస్ అయినా దొంగి లిస్తే..అంత ఖరీదైన సూట్‌కేస్‌లో ఏ విలువైన వస్తువో డబ్బో ఉండకపోదు.

మరో నిముషంలో స్టేషన్ వచ్చేస్తుందనగా లేచాడు. పిల్లిలా పోయి లోయర్ బెర్త్ కింద ఉన్న ఆ సూట్‌కేస్ తీసుకుని డోర్ దగ్గరకు వచ్చాడు. ప్లాట్ ఫారం మీదికి వచ్చేసింది ట్రైన్.

అప్పుడొచ్చిందీ ఆలోచన బుజ్జులుకి.

సూట్‌కేస్ దొరికింది సరే. మరి దాని తాళం చెవి? అనవసరంగా అంత ఖరీదైన సూట్‌కేస్ బద్దలు కొట్టడమో, లాక్‌ని పాడుచేయడమో? చేయబుద్ధి కావడం లేదు.

**కట్నేని వేంకట కృష్ణారావు**

వెంటనే సూట్‌కేస్‌తో సహా వెనక్కు వెళ్లి లోయర్‌బెర్త్‌లో పడుకున్న సూట్‌వాలాని తట్టిలేపాడు.

నిద్రకళ్లతో చిరాగ్గా ఏమిటన్నట్టు చూసిన అతనితో ''ఈ సూట్‌కేస్ మీదే కదూ'' అని అడిగాడు.

తన సూట్‌కేస్ బుజ్జులు చేతిలో చూసిన అతను కంగారుగా లేచి అడిగాడు ''అవును ఏం?'' అని.

''ఏంలేదు. దీనిని నేను తీసుకుపోతున్నాను. దీని తాళం చెవి ఇస్తారేమోనని లేపాను'' అన్నాడు బుజ్జులు.

ఒక్క క్షణం సూట్‌వాలాకి ఏం అర్థం కాలేదు. అర్థమయ్యాక మిగిలిన నిద్ర మత్తు కూడా వదిలిపోయింది. 'పోలీస్ పోలీస్' అని అరుస్తూనే సూట్‌కేస్‌ని గట్టిగా పట్టుకుని తనవైపు గుంజుకున్నాడు.

సూట్‌కేస్ బుజ్జులు చేతుల్లోంచి సూట్‌వాలా చేతుల్లోకి పోయింది. బుజ్జులు ఒక్క అంగన ప్లాట్‌ఫారం మీదికీ, అక్కణ్ణించీ మరో పరుగున స్టేషన్ బయట నాలుగో సందులోకీ ఎంటరైపోయాడు విజయవంతంగా వెంట పడ్డ జనాల్నించి తప్పించుకుని.

ఆ తర్వాత విషాదంగా ముఖం పెట్టుకుని 'ఉల్లా' హోటల్‌లో టీ తాగుతూ ఉంటే తానెక్కడో పొరపాటు చేస్తున్నట్టు అన్పించింది బుజ్జులుకి. అదేమిటన్నదే తెలియడం లేదు.

ఒకవేళ తనీ ఫీల్డుకి పనికిరాడా? తెఫ్ట్ సెట్ (తెఫ్ట్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్) లో సరైన రాంకు రాక అత్తలకొద్దీ డొనేషన్ కట్టి మరీ డిగ్రీ సంపాదించాడే! అదంతా వేస్టేనా? తన తల్లిదండ్రులు తన మీద పెట్టుకున్న ఆశలన్నీ గంగపాలేనా? ఆడపిల్లలున్న ఏ దొంగ మావైనా తన వంక కన్నెత్తి చూస్తాడా అసలు? ముందు పాత చెప్పుల దొంగ కడగొట్టు కూతురు కూడా తనని తీసిపారేస్తుందే.

ఇలా చాలాసేపు బాధపడ్డాక బందిపోట్ బడా చోర్ కాలేజీ ప్రిన్సిపాల్ గజదొంగ గంగులే ఒక పరిష్కారం చెప్పగలడనిపించింది. మరుక్షణం ప్రయత్నిస్తే మర్నాడు సాయంత్రానికి అపాయింట్‌మెంట్ దొరికింది.

అప్పుడు బుజ్జులు గో[..]ంతా విన్నాక తాపీగా అన్నాడు గంగులు ధైర్యం చె[..]తూ-

''నీ బలహీనత నీకర్థం [..]లేదు కానీ నాకు బాగా అర్థమైంది. నువ్వేం బాధ[..]డకు. నువ్వెలాంటి దొంగతనాలు చేస్తే పైకొస్తా[..] ప్రాక్టికల్‌గా చూపిస్తా పద''

అప్పుడు రాత్రి ఎనిమిది[..] అన్ని టీవీ ఛానెల్లలో ఏడుపుగొట్టు సీరియల్స్ [..]చ్చే టైం. ఒకింట్లో ఎవరో పోయినట్టుగా ఘొల్లు[..] ఏడుపులు వినిపిస్తున్నాయి.

ఆ ఇంట్లోకి ఎంటర[..]య్యారు గంగులు, బుజ్జులు. ముందు గంగుల[..] తెలుసున్న వాళ్లెవరన్నా పోయారేమో పరామ[..] కోసం వచ్చాడేమో అనుకున్నాడు బుజ్జులు. [..] లోపలికి వచ్చాక టీవీలో వస్తున్న సీరియల్ చ[..]శాక అతనికి పరిస్థితి అర్థమైంది.

ఇంట్లో జనాలందరూ [..] ముందు ఆసీనులై సీనులో నిమగ్నమైపోయి [..]న్నారు. బుజ్జుల్ని ముందు గదిలోకి ప్రవేశపె[..] తను బయటకు వెళ్తూ గంగులు మెల్లగా- ''[..]క నీకు అడ్డే లేదు. నేను వీధి చివర వెయిట్‌చేసు[..] ఉంటాను. నీ పని పూర్తిచేసుకొచ్చెయ్'' అని చె[..]ప్పాడు.

తలూపాడు బుజ్జులు. వె[..]నే రంగంలోకి దిగిపోయాడు. వాళ్లందరి ఎదుర[..]గానే లోపలికి వెళ్లిపోయాడు. ఎవరూ కనీసం [..]తప్పి అతని వంక చూడలేదు.

లోపల గోద్రేజ్ బీరువా [..]యితే కనబడింది. కాని ఎంత వెదికినా [..]ని తాళం చెవి దొరకలేదు. ఒక నిముష[..] తటపటాయించి ఆ తర్వాత ముం[..]గదిలోకి వచ్చి మెల్లగా ఇంటావిడ భ[..]ం మీద తట్టి ''బీరువా తాళం చెవి?'' అన్నాడు.

ఆవిడ టీవీ స్క్రీన్ మీ[..]చి ఒక్క మిల్లీమీటరు కూడా చూపు [..]ప్పకుండా బొడ్లోంచి తాళం చెవుల [..]త్తి తీసి అందించింది.

మళ్లీ లోపలకు వచ్చి బీర[..]వా తెరవబోతూంటే గుత్తిలో ఏ తాళ[..] చెవి బీరువాదో అర్థం కాలేదు. గుత్[..]తో సహా ముందు గదిలోకి వచ్చి ఈసా[..] ఇంటాయన వెనక చేరి గుత్తి ఆ[..]న కళ్ళ ముందు పెట్టి తన సందేహా[..] వివరించాడు. ఆయన సీనుకడ్డం [..]స్తుందుకు విసుక్కుంటూనే గుత్తిలో [..] తాళం చెవి ఎంపికచేసి బుజ్జులుకి అం[..]ంచాడు.

దాంతో బీరువా తెరిచి నగ[..], నోట్ల కట్టలూ లాంటి విలువైనవీ బరువు తక్కువైనవీ అన్నీ ఒక చోట [..]ట్టుకుని జేబుల్లో చెయ్యి పెట్టుకు చూసుకున్నాడు. మామూలే, జేబుల్లో కర్చీఫ్ పెట్టుకోవడం మర్చిపోయాడు.

మళ్లీ ముందుగదిలోకి వచ్చాడు. జీన్స్ ప్యాంట్ కుర్రాడి నడుం మీద చిన్నగా చిటికేసి ''కర్చీఫ్ ప్లీజ్'' అని అడిగాడు.

ఆ కుర్రాడు చిన్నగా విసుక్కుని హిప్ పాకెట్ లోంచి కర్చీఫ్ తీసి ఇచ్చాడు.

బంగారం, డబ్బూ కర్చీఫ్‌లో మూటకట్టుకుని బయటకు రాబోతూంటే తన మొదటి కేస్ (విజయవంతం అయిన మొదటి కేస్ అని అర్థం) విజయవంతంగా ముగించిన సందర్భంగా ఫ్రిజ్‌లోంచి ఏదన్నా కూల్‌డ్రింక్ తీసుకుని చల్లగా తాగాలన్పించింది.

ఫ్రిజ్ ఓపెన్ చేశాడు. పెప్సీ లిప్స్‌కందించుకోమంటూ కన్పించింది. కానీ స్ట్రా లేందే డ్రింకు తాగినట్టుండదు బుజ్జులుకి. కనుచూపుమేరలో ఎక్కడా స్ట్రా కనిపించలేదు.

మళ్లీ ముందు గదిలోకి వచ్చాడు. ఇంటావిడ పెద్దకూతురు కాబోలు కళ్ళు తుడుచుకుంటోంది. ఆవిడ చెవిలో నోరు పెట్టి గుసగుసగా ''డ్రింకు తాగుతా. స్ట్రా ఎక్కడ?'' అని అడిగాడు.

ఆవిడ కళ్లు తుడుచుకోవడం కంటిన్యూ చేస్తూనే స్ట్రాలు ఎక్కడున్నాయో ఒక్క మాటలో చెప్పింది.

మనసుతీరా స్ట్రాతో పెప్సీ తాగుతో[..]ే కూతురు కాబోలు వచ్చి అతని ఎదురుగా [..] వాటర్ గడగడా తాగి మళ్లీ గబగబా వెళ్లిపో[..] సీను మిస్సయిపోతానేమోనన్న ఆత్రం కా[..]

నెమ్మదిగా బయటపడి కర్చీఫ్ మూటతో [..] గంగులును చేరుకున్నాడు బుజ్జులు.

తర్వాత 'జల్సా బార్ అండ్ రెస్టారెంట్' [..] రిలాక్సవుతూ శిష్యుడికి ఇలా హితోపదేశం చే[..] గంగులు.

''నీకు పబ్లిక్ రిలేషన్స్ యావ ఎక్కువ. అదే [..] బలహీనత. అందరితో కలిసి అందరి సా[..] పొందుతూ నీ వృత్తి సాగించాలనుకునే స్వభా[..] నీది. మళ్లీ పార్ట్‌నర్‌షిప్ ఇష్టపడవు. అలాంటప్పుడు ఇలా టి.వి.లే నీ పాలిట కల్పవృక్షాలవుతాయి. మంచి పవర్‌ఫుల్ ఏడుపుగొట్టు టి.వి.సీరియల్స్, ఇండియా పాకిస్తాన్ క్రికెట్ మేచులూ, ఏంకరిం[..] ఫోను క్వశ్చన్లూ మొదలెట్టినప్పుడు నువ్వు నీ ప్రాక్టీసు చేస్తుండు. నీకెదురుండదు. ఆ టైంలో అందరూ అదో రకం ట్రాన్సులో ఉంటారు కనుక నిన్నెవ్వరూ పట్టించుకోరు కానీ ఎడ్వర్‌టైజ్‌మెంట్లు వచ్చే టైంలో మాత్రం కాస్త ఎలర్టుగా వుండు''

బుజ్జులు ఆనందంగా తలూపేడు. తర్వాత స్పెషల్ ప్రాక్టికల్సూ కన్[..] కోచింగూ ఇచ్చినందుకు ఫీజుగా గంగులు ఆనాటి బుజ్జులు సంపాదనను జమ కట్టేసుకుని గుడ్‌లక్ చెప్పి వెళ్లిపోయేడు.

బుజ్జులు బోలెడంత ఆత్మవిశ్వాసంతో కయ్‌కయ్‌మని కేకలూ, కుయ్‌కుయ్‌మని ఈలలూ విన్పిస్తున్న మరో ఇంటి వంక దారి తీసేడు. అవును ఈవేళ ఇండియా-పాకిస్తాన్ క్రికెట్ మేచ్ లైవ్ ఉంది కదూ!

★

### కన్నడంలో లయ

**తెలుగులో చక్కని నటిగా పేరు తెచ్చుకున్న లయ ఇప్పుడు కన్నడ చిత్ర రంగానికి వెళ్లింది. కన్నడ సూపర్‌స్టార్‌గా పిలవబడే విష్ణువర్ధన్ సరసన ఒక చిత్రంలో నాయికగా నటిస్తోంది. అయితే ఇక్కడ విశేషం ఏమిటంటే- ఈ సినిమా నిర్మాత మేడికొండ మురళీకృష్ణ, దర్శకుడు ముత్యాల సుబ్బయ్య కావడం. ఈ చిత్రం తర్వాత లయకి కన్నడంలో మంచి డిమాండ్ ఏర్పడవచ్చుని అప్పుడే సినీజనాలు ఊహిస్తున్నారు. ప్రస్తుతం లయ తెలుగులో 'గెలుపు' చిత్రంలో మంచి పాత్ర పోషిస్తోంది.**

-మానస

